19వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

మంగళవారం 05 నవంబర్ 2024 పేజీలు : 8

## ప్రజావాణి దరఖాస్తులను అధిక ప్రాధాన్యతతో పరిష్కరించాలి

**-జగిత్యాల జిల్లా కలెక్టర్**

**బి. సత్య ప్రసాద్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, నవంబర్ 4 :** ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి క్షేత్ర స్థాయిలో పరిశీలించి వెంటవెంటనే పరిష్కరించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్ గౌతమ్ రెడ్డితో కలసి కలెక్టర్ స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి -మిగతా 2లో



## ఘనంగా కార్తీక సోమవార వేడుకలు

**రామ కిష్టయ్య సంగన భట్ల...**

కార్తీక మాసోత్సవ వేడుకల సందర్భంగా కార్తీక సోమవారం క్షేత్రానికి అధిక సంఖ్యలో భక్తులు చేరుకున్నారు. కార్తీక మాసాంతర్గత పర్వదిన సందర్భంగా ధర్మపురి క్షేత్రంలో భక్తుల రద్దీ అధికమైంది. కార్తీకమాసం అన్ని మాసములలో, అత్యంత పవిత్రమైనదిగా భావించ బడుతూ, ఈ మాసంలో చేయదగిన పుణ్య కార్యక్రమాలలో నదీ స్నానం, ఉపవాసం పురాణ పఠనం, శ్రవణం, దీపారారనం, దీప దానం, తులసిమాల ధారణం, సాలగ్రామ పూజ, దైవ పూజ, వనభోజనం కాగా, ప్రధానంగా వీటిలో విశేష పుణ్య ఫలాలను ఇచ్చేది నదీ స్నానంగా భావించ బడుతున్న క్రమంలో ధర్మపురి క్షేత్రానికి కార్తీక స్నానాల కోసం భక్తులు రావడం ఆనవాయితీ.

**కార్తీక సోమవారం ప్రత్యేకత:** కార్తీక సోమవారం పర్వదినానికి ప్రత్యేకత ఈ ఉంది. శివునికి కార్తీక సోమవారం అత్యంత ప్రియ కర మైన దినం. జాతికుల రహితంగా ఈరోజంతా ఉపవాసం ఉండి నదీ స్నానమాచరించి, -మిగతా 2లో

## ప్రజల గొంతు తడిపేందుకే అమృత్-2.0

**-కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 4:** దేశంలో ఇంటింటికీ నల్లా కనెక్షన్లు ఇచ్చి ప్రజల తాగునీటి అవసరాలు తీర్చేందుకు కేంద్ర ప్రభుత్వం అమృత్ -2.0 కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు.సోమవారం కరీంనగర్ లోని ఉజ్వల పార్కు సమీపంలో ఫిల్టర్ బెడ్ వద్ద కేంద్రమంత్రి 1500%ఎశ్రీ% క్లియర్ వాటర్ సంపు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన నగర మేయర్ సునీల్ రావు మాట్లాడారు. రాబోయే 30 సంవత్సరాల వరకు నగరపాలిక పరిధి జనాభా ఐదు లక్షలు అయినా తాగునీటికి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. రూ 18 కోట్లతో చేపట్టే పనులతో డిసెంబర్ చివరికల్లా హౌసింగ్ బోర్డ్ కాలనీ పరిధిలో 24 గంటలు తాగునీరు అందించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. కేంద్రమంత్రి, ఎమ్మెల్యేలకు స్థానిక సంస్థల్లో పనిచేసిన అనుభవం ఉందని వారికి ప్రజా సమస్యలు ఎలా పరిష్కరించాలో తెలుసన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సాయంతో నగరాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకుంటున్నామని..రాబోయే రోజుల్లో 24 గంటలు తాగునీరు అందించేలా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. విలీన గ్రామాల ప్రజలకు తాగునీటికీ ఇబ్బంది లేకుండా 150 కిలోమీటర్ల మేర పైపులైన్లు ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతూ.. ప్రజలకు సేవ చేసేందుకే రాజకీయాల్లోకి వచ్చామని.. పార్టీలకతీతంగా ప్రజల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు.కౌన్సిలర్ స్థాయి నుంచి వచ్చిన నాకు ప్రజా సమస్యలపై పూర్తి అవగాహన ఉందని పేర్కొన్నారు. ప్రస్తుతం దేశంలోనే ప్రథ మంగా నగరపాలికలోని అన్ని డివి జన్లకు రోజు తాగునీటిని సరఫరా చేస్తున్నా మని.. రాబోయే రోజుల్లో 24 గంటలు ఇచ్చేలా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఎవరు తాగు నీటిని వృధా చేయవద్దని కోరారు. అండర్ గ్రౌండ్ పైప్ లైన్ కోసం తవ్వి వదిలేయడంతో నీరు కలుషితమై డెంగీ మరణాలు సంభవిస్తున్నాయని అన్నారు.పనులు సకాలంలో పూర్తి చేయాలని ఏజెన్సీకి సూచించారు. ఈ సందర్భంగా గత ప్రభుత్వ హయాంలో ప్రారంభించిన మానేరు రివర్ ఫ్రంట్ పనులు పూర్తి చేసేలా చొరవ తీసుకోవాలని కేంద్రమంత్రికి విన్నవించారు.ఇది పూర్తయితే దక్షిణ భారతదేశంలోనే మొదటిది అవుతుందని వివరించారు. 11 నెలల కిందట జిల్లా కేంద్రంలో ఆలయం నిర్మించేందుకు తిరుమల తిరుపతి దేవస్థానానికి పదెకరాలు కేటాయించామని.. పూర్తిచేసేలా ఏపీ ప్రభుత్వానికి లేఖ రాయాలని కోరగా కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించారు.ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, కార్పొరేటర్లు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు టీచర్లకు రూ.2 లక్షల ఆరోగ్య బీమా

- **పైలెట్ ప్రాజెక్టు కింద గోదావరిఖనిలో ప్రారంభం**
- **నవంబర్ 6 లోపు ప్రతి పట్టభద్రుడు తమ ఓటును నమోదు చేసుకోవాలి**
- **ఓటరు అవగాహనలో భాగంగా గోదావరి ఖనిలో అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి విస్తృత ప్రచారం**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 4 :** రాబోయే పట్టభద్రుల ఎ మ్మెల్సీ ఎన్నికల్లో తనను భారీ మెజా రిటీతో గెలిపిస్తే ప్రైవేట్ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు తన సొంత నిధులతో 2 లక్షల బీమా సౌకర్యాన్ని కల్పిస్తున్నట్టు పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ డాక్టర్ వి నరేందర్ రెడ్డి వెల్లడించారు... సోమవారం గోదావరిఖని పట్టణంలో ఓటరు అవగాహన కార్యక్రమంలో భాగంగా ప్రచారం నిర్వహించారు... తనకు మద్దతు తెలిపాలని కోరారు... ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రైవేట్ పాఠశాలలో పనిచేస్తున్న టీచర్లకు ఉద్యోగ భద్రత తో పాటు వారికి హెల్త్ కార్డుల మంజూరు కై కృషి చేస్తానని అన్నారు... ప్రైవేట్ టీచర్ల సంక్షేమం కోసం తన సొంత నిధులతో రెండు లక్షల ఆరోగ్య భీమా సౌకర్యం కల్పించివారికి అండగా ఉంటానని అన్నారు...ప్రైవేటు పాఠశాలలకు అనుమతులు ఇచ్చే -మిగతా 2లో

## ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గాల ఓటర్ల నమోదుకు ఏర్పాట్లు

**-నవంబర్ 6 వరకు దరఖాస్తులు చేసుకోవచ్చు**

**-డిసెంబర్ 30 న ఓటరు తుది జాబితా**

**కలెక్టర్ పమేలా సత్పతి వెల్లడి**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 4:** కరీంనగర్ నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్, కరీంనగర్ జిల్లాలతో కూడిన ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గాలకు చెందిన అర్హత కలిగిన ఓటర్లు ఎన్నికలలో ఓటు హక్కు నమోదు కోసం ఈ నెల ఆరవ తేదీ వరకు దరఖాస్తులు చేసుకోవచ్చని కలెక్టర్ పమేలా సత్పతి ఒక ప్రకటన లో పేర్కొన్నారు పై నాలుగు జిల్లాలతో కూడిన ఉపాధ్యాయ శాసన మండలి నియోజకవర్గ స్థానంతో పాటు, పట్టభద్రుల శాసన మండలి నియోజకవర్గ స్థానం నుండి. ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రస్తుత ఎమ్మెల్సీ సభ్యుల కాలపరిమితి 2025 మార్చి 29 నాటితో ముగియనుందని తెలిపారు. ఈ నేపథ్యంలో ఖాళీ కానున్న ఎమ్మెల్సీ నియోజకవర్గ స్థానాలకు ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా ఎలక్షన్ కమిషన్ అర్హత కలిగిన ఓటర్లకు పేర్ల నమోదు కోసం అవకాశం కల్పిస్తూ సెప్టెంబర్ 30న పబ్లిక్ నోటీసును జారీ చేయడం జరిగిందని తెలిపారు. అక్టోబర్ 16, 25 వ తేదీలలో రెండు పర్యాయాలు పత్రికాముఖంగా కూడా ప్రకటనలు. జారీ చేయడం జరిగిందని అన్నారు. 2024 నవంబర్ 06 వ తేదీ వరకు ఆన్లైన్ లో దరఖాస్తులు చేసుకోవాలని, ఏఈఆర్టీ కార్యాలయాల్లో నేరుగా కూడా ఓటర్లు దరఖాస్తులు -మిగతా 2లో

## విద్యుత్ ఘాతంతో గేదె మృతి



**చురకలు విలేకరి, ధర్మపురి, నవంబర్ 4 :** ధర్మపురి మండలంలోని నాగారం గ్రామానికి చెందిన రూపు ఆది మల్లయ్యకు చెందిన గేదె సోమవారం ఉదయం ప్రమాదవశాత్తు విద్యుత్తు షాక్ తగిలి మృతి చెందింది. మృతి చెందిన గేదె విలువ సుమారు 65000 రూపాయల వరకు ఉంటుందని, ప్రభుత్వం తనకు నష్టపరిహారం ఇప్పించి ఆదుకోవాలని రైతు కోరుతున్నాడు.

## కోటిలింగాలలో ఘనంగా గోదావరి హారతి



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, నవంబర్ 4 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండ లం కోటిలింగాల శ్రీ కోటేశ్వరస్వామి దేవస్థానం సన్నిధి లోని గోదావరి తీరంలో కార్తీక మాసం సోమవారం పురస్కరించుకొని గోదావరి హారతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.అలాగే రాష్ట్ర దేవాదాయశాఖ ఆదేశానుసారం దేవాలయంలో దీపోత్సవ కార్యక్రమం జరిపారు. కార్యక్రమంలో దేవాదాయ శాఖ పరిశీలకులు ఎం రాజమౌళి, ఆల య కార్యనిర్వాణాధికారి కాంతా రెడ్డి,మాజీ చైర్మన్ నారాయణరావు అర్చకులు సిబ్బంది భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రైవేటు టీచర్లకు రూ.2 లక్షల ఆరోగ్య బీమా

**మొదటి పేజీ తరువాయి....**సమయంలో కఠినతరమైన నిబంధనలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి ఫైర్ సేఫ్టీ,క్రీడా మైదానాలు, నీటి వసతుల తదితర అంశాలను ప్రభుత్వం పరంగా అందించేందుకు కృషి చేస్తారని అన్నారు... రాబోయే రోజుల్లో ప్రైవేటు పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులకు కనీస వేతనం చట్టం ను మినిమమ్ బేసిక్ శాలరీ ( %వీదీూ% )అమలు జరిగే విధంగా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తామని అన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేటు డిగ్రీ పీజీ కళాశాల యజమాన్యాలకు పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్ మెంటు బకాయిలను విడుదలకు సహకరిస్తానని హామీ ఇచ్చారు..రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలనికోరారు.. ప్రతి ఒక్క పట్టభద్రుడు నవంబర్ 6 లోపు తమ యొక్క ఓటు నమోదును చేసుకోవాలని పిలుపునిచ్చారు... మిస్డ్ కాల్ క్యాంపెయిన్ ద్వారా ఓటరు నమోదు కార్యక్రమం చేపడుతున్నామని ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.

## ప్రజావాణి దరఖాస్తులను అధిక...

**మొదటి పేజీ తరువాయి....**శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 22 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గౌతమ్ రెడ్డి, ఆర్డీఓ లు మధు సుధన్, శ్రీనివాస్, జివాకర్ రెడ్డి, కలెక్టరేట్ ఏ.ఓ. హన్మంత రావు, వివిధ జిల్లా అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఆరు గ్యారంటీలపై సాంస్కృతిక...

**చురకలు విలేకరి,ముస్తాబాద్, నవంబర్ 4 :** ముస్తాబాద్ మండలం రామలక్ష్మణ పల్లె గ్రామంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యములో తెలంగాణ సాంస్కృతిక సారథి ఎడమల శ్రీధర్ రెడ్డీ కళా బృందం కళా ప్రదర్శన ఇవ్వడం జరిగింది.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఆరు గ్యారంటీ ల పై ప్రభుత్వ సంక్షేమ పథకాలు మహిళ కు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత బస్సు ప్రయాణం ఆరోగ్య శ్రీపథకం 10లక్షల పెంపు వంట గ్యాసు 500 వరకు అందించడం,అర్హులైన రైతులందరికీ రెండు లక్షల వరకు రుణమాఫీ రెండు వందల యూనిట్లు ఉచిత కరెంటు గృహ జ్యోతి మహాలక్ష్మి పథకాలు వివరిస్తూ స్వచ్ఛ ధనం పచ్చదనం వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని ప్రాణ వాయువును అందించే పచ్చని చెట్లు ప్రతీ ఒక్కరూ వారి ఇంటి ముందర పెంచుకోవాలని ప్లాస్టిక్ కవర్ వాడకం ఆరోగ్యానికి హానికర మని అలాగే వాన కాలం లో వచ్చే వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా వుండాలని కావలసిన జాగ్రతలు తీసుకోవాలని పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఈగలు దోమలు వృద్ధి చెందకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు

# ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నాలు ప్రతిపక్షాలు మానుకోవాలి

**-అన్నదాతలు అధైర్య పడొద్దు ప్రతి వడ్ల గింజ కొంటాం**



**చురకలు విలేఖరి,ముస్తాబాద్, నవంబర్ 4 :** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు ఏళ్ల బాల్రెడ్డి ఆధ్వర్యంలో పత్రికా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోలు విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం పై బిఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు బురద చల్లే ప్రయత్నం చేస్తుందని అన్నారు.గత ప్రభుత్వాలు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణలో ఎటువంటి శ్రద్ధ చూపించిందో ప్రత్యేకంగా రైతులకు చెప్పవలసిన అవసరం లేదని అన్నారు.నిర్ణయించిన రోజుల కన్నా 20 రోజుల ముందే పంట కోతకు వచ్చేసరికి రైస్ మిల్లు కొద్దిగా లేటు అవుతుంది అన్న విషయం ప్రజలు గ్రహిస్తున్నారని,కాంగ్రెసు ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని రైతులు బిఆర్ఎస్ పార్టీ యొక్క ముసలి కన్నీరు మాటలను నమ్మే స్థితిలో లేరని అన్నారు. రైతులు ఎటువంటి ఆందోళనకు గురి కావద్దని పండించిన ధాన్యంలో చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏళ్ల బాల్రెడ్డి,సహకార సంఘం చైర్మన్ అన్నం రాజేందర్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ గుండెల్లి శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గజ్జల రాజు, ఎన్ ఎస్ యు ఐ నాయకుడు మిడిదొడ్డి భాను,శీల ప్రశాంత్,తలారి నరసయ్య, సత్తయ్య,రంజాన్ నరేష్,నవీన్, ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బిల్లులు చెల్లించమని అడిగితే అరెస్టులు చేస్తారా..?

**-మాజీ సర్పంచ్ ల అరెస్టును ఖండించిన బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య**



**చురకలు విలేఖరి చిగురుమామిడి :** రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న మాజీ సర్పంచ్ల అరెస్టులను,అక్రమ నిర్బంధాలను బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య తీవ్రంగా ఖండించారు.కరీంనగర్ జిల్లా చిగురు మామిడి మండల కేంద్రంలో మామిడి అంజయ్య విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని కోరుతూ పోరు బాటకు పిలుపునిచ్చిన మాజీ సర్పం చ్లను రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడికక్కడ అరెస్టులు చేయడమేంటని అంజయ్య ప్రశ్నించారు.గ్రామాల అభివృద్ధి కోసం వెచ్చించిన బిల్లులు చెల్లించాలని అడిగితే అరెస్టు చేస్తారా అంటూ వారు ప్రశ్నిం చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి వినతిపత్రం ఇవ్వాలని హైదరా బాద్కు వస్తే వారిని అడ్డుకోవడం, అక్రమంగా ఎక్కడికి అక్కడ నిర్బంధిం చడం అప్రజా స్వామికమన్నారు.మాజీ సర్పంచ్లు అప్పులు తెచ్చి,ఆస్తులు అమ్మి, భార్యా పిల్లల మీద ఉన్న బంగారం కుదువ పెట్టి గ్రామ అభివృద్ధి కోసం చేసిన డబ్బులు ఇవ్వాలంటే ప్రభుత్వం అరెస్టులు చేస్తున్నదని మామిడి అంజయ్య మండిపడ్డారు. ప్రజాపాలన అంటే ఊరికి సేవ చేసిన సర్పంచులను అరెస్టులు చేయడమేనా అని అంజయ్య ప్రశ్నించారు.బడా కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లిస్తూ,చిన్న చిన్న పనులు చేసిన మాజీ సర్పం చులకు మాత్రం బిల్లులు చెల్లించక పోవడంలో ఆంతర్యం ఏమిటన్నారు. అక్రమంగా నిర్బంధించిన,అరెస్టులు చేసిన మాజీ సర్పంచులను వెంటనే విడుదల చేయాలని,పెండింగ్ బిల్లులను తక్షణం చెల్లించాలని బీఆర్ఎస్ పార్టీ పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నా మని మామిడి అంజయ్య అన్నారు.

**చిగురుమామిడిలో మాజీసర్పంచ్ ల ముందస్తు అరెస్ట్..**

పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని కోరుతూ హైదరాబాద్ కు వెళ్లేందుకు సిద్ధమవుతున్న తాజా మాజీ సర్పంచ్లను చిగురుమామిడి పోలీసులు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. పోలీసులు అరెస్టు చేసిన వారు సర్పంచ్ ల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు జక్కుల రవీందర్,మాజీ సర్పంచులు సన్నీళ్ల వెంకటేష్,గోలి బాపురెడ్డి,బెజ్జంకి లక్ష్మణ్, తదితరులు ఉన్నారు.మాజీ సర్పంచ్ అరెస్టులను,అక్రమ నిర్బంధాలను తీవ్రంగా ఖండిస్తున్నామని వారు తెలిపారు. పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని జక్కుల రవీందర్ ప్రభుత్వాన్ని కోరారు.

## ఘనంగా కార్తీక సోమవార వేడుకలు

**మొదటి పేజీ తరువాయి...** శక్తికొద్దీ దాన ధర్మాలు చేసి, శివుని బిల్వ పత్రాలతో పూజించి, అభి షే షేకించి, అధమంగా రాత్రి నక్షత్ర దర్శన అనంతరం భజించి, భుజించి రాత్రంతా జాగరణ చేసి, పురాణ శ్రవణం గావించాలని పురాణాలు స్పష్ట పరుస్తున్నాయి. సోమవారం శివపూజ చేస్తే కైలాస ప్రాప్తి, విష్ణుపూజ గావిస్తే వైకుంఠ ప్రాప్తి కలగగలదని స్కంద పురాణం చెపుతున్నది. సోమవారం శివాలయాలలో ఆవునేయితో, కొబ్బరి నూనెతో, అవిసె నూనెతో, విప్పనూనెతో అధమంగా ఆముదంతో దీపాలు వెలిగించాలని శాస్త్ర వచనం. ఈ నేపథ్యంలోనే నదీస్నానం, దైవ దర్శనార్థం భక్తులు క్షేత్రానికి ఆరుచెంచారు. ఉదయాత్పూర్వం నుండే పవిత్ర గోదావరి నదిలో మంగళ స్నానాలు ఆచరించి, దైవ దర్శనార్థం దేవస్థానంలోని ప్రధానాలయాలకు తరలి వెళ్ళారు. వేకువ జామునే ఆలయాల అర్చకులు వేద మంత్రాలతో, మంగళ వాద్యాలతో పవిత్ర నదీ జలాలను తెచ్చి స్థానిక ఇలవేలుపులను అభిషేకించారు. ప్రధానాలయాలైన శ్రీయోగా నంద, ఉగ్ర లక్ష్మీ సమేత నారసింహ, శ్రీవేంకటేశ్వర, వేణుగోపాల, యమ ధర్మరాజు, ప్రసన్నాంజనేయ శ్రీరామ లింగేశ్వరాలయాలలో ఉదయం 5గంటల నుండి ప్రత్యేక అర్చనలు, పూజలు, అభిషేకాలు, కంకుమార్చనలు, నిత్య కళ్యాణాది కార్యక్రమాలను నిర్వహించగా, సాంప్రదాయాచరణాసక్తులైన భక్తులు పాల్గొన్నారు. మొక్కులు తీర్చు కున్నారు. దేవస్థానంలోని ఉసిరిక వృక్షం వద్ద కార్తీక దామోదరునికి ఈసందర్భంగా ప్రత్యేక పూజలొనరించారు. భక్తిపార్యంతో ముత్తయిదువలు ఉసిరిక చెట్టుచుట్టూ సనాత అచార ప్రకారం ప్రదక్షిణలు గావించారు. ఉసిరికలను దానం చేసుకున్నారు. విష్ణు అర్పణ కై వత్తుల దీపాలను వెలిగించారు. పవిత్ర గోదావరి నదీ జలాలలో రొప్పులలో వెలిగించిన కార్తీక దీపాలను వదిలి పెట్టారు. శ్రీరామలింగే శ్వర ఆలయంలో ప్రత్యేక చండి ప్రదక్షిణలు ఆచరించారు. పంచోపనిషత్ యుక్త వేదోక్త సాంప్రదాయసిద్ధ పూజలను నిర్వహించారు.

## ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గాల ఓటర్ల నమోదుకు ఏర్పాట్లు

**మొదటి పేజీ తరువాయి....** సమర్పించవచ్చని సూచించారు. గతంలో ఓటు హక్కు వినియోగించుకున్న వారు సైతం మరోసారి తప్పనిసరిగా ఓటు హక్కు నమోదు చేసుకోవాల్సి ఉంటుందని కలెక్టర్ స్పష్టం చేశారు. గడువులోపు దాఖలైన దరఖాస్తులను పరిశీలించిన మీదట నవంబర్ 23న ముసాయిదా ఓటరు. జాబితాను ప్రకటించడం జరుగుతుందన్నారు. ముసాయిదా జాబితాపై ఏవైనా అభ్యంతరాలు ఉంటే నవంబర్ 23 వ తారీకు నుండి డిసెంబర్ 09 వ తేదీ వరకు తెలియజేయవచ్చని అన్నారు. 2024 డిసెంబర్ 30 న నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్, కరీంనగర్ జిల్లాలతో కూడిన గ్రాడ్యుయేట్స్, టీచర్స్ ఎమ్మెల్సీ నియోజకవర్గ స్థానాలకు సంబంధించిన తుది ఓటరు జాబితాను వెలువరించడం జరుగుతుందన్నారు, దీనిని దృష్టిలో పెట్టుకుని అర్హులైన ఓటర్లు జాబితాలో పేర్ల నమోదు కోసం నవంబర్ 06 వ తేదీ లోపు దరఖాస్తులు చేసుకోవాలని కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. తదుపరి ఫిర్యాదులు మరియు అభ్యంతరాలు స్వీకరించు సమయంలో కూడను అర్హులైన వారు ఓటర్లు జాబితాలో తమ పేర్లను నమోదు చేసుకోవచ్చును మరియు ఇట్టి ప్రక్రియ నామినేషన్ చివరి తేది వరకు కూడా తమ పేర్లను ఓటర్ల జాబితాలో నమోదు చేసుకొనుటకు అవకాశం కల్పించబడుతుంది కావున పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గ ఓటర్లు ఫారం-18 లో, ఉపాధ్యాయ నియోజకవర్గ ఓటర్లు ఫారం-19 లో దరఖాస్తులు చేసుకోవాలని అట్టి ప్రకటన లో కలెక్టర్ వెల్లడించారు.

# శివాలయంలో కార్తీక శోభ

**-స్వామివారికి అమ్మవారికి పంచామృత అభిషేకాలు**
**-దీపోత్సవం నిర్వహించిన భక్తులు**
**-భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం నవంబర్ (04) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని వేములకుర్తి గ్రామానికి చెందిన అతి పురాతన మహాదేవుని ఆలయం కోలిచిన వారికి కొంగు బంగారంగా నిలుస్తూ భక్తుల కోరికలు తీరుస్తు ప్రసిద్ధి చెందింది. ఈ ఆలయానికి ప్రతి సోమవారం భక్తులు అధిక సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. కార్తిక పౌర్ణమి మెదటీ సోమవారం భక్తులు వారం వారం ఒక్కొక్కరిచొప్పున అన్నదాన కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నారు. ఆలయంలోని మూల విరాట్లకు పంచామృత అభిషేకాలను నిర్వహించి ప్రత్యేక అలంకరణలు చేసి పూజలను నిర్వహించిన అనంతరం అర్చకులు మంత్రరాజం జానకి రామకృష్ణ చార్యులు ప్రత్యేక హరతులు అందచేశారు. లోక శ్రీనివాస్- సరిత దంపతులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమం జరిగింది. కొలిచిన వారికి కొంగుబంగారంగా స్వామివారి ఆశీస్సులు ప్రజలపై ఉండడంతో భక్తులు ఈ ఆలయానికి అధిక సంఖ్యలో విచ్చేసి స్వామివారిని దర్శించుకుంటు న్నారు.అనతరం వివిధ రకాల మహిళలు స్వామి వారికి 365,1008 వత్తుల,పలు రకాల పిండితో దీపోత్సవం వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# తాజా మాజీ సర్పంచ్ ముందస్తు అరెస్ట్




**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం నవంబర్ (04) :** రాష్ట్ర సర్పంచ్ ల పోరం ఇచ్చిన పిలుపుమేరకు పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని కోరుతూ పోరుబాట కు తరలకుండ ఉండేందుకు సోమవారం ఉదయం ఇబ్రహింపట్నం మండల తాజ మాజీ సర్పంచ్ల ను ఇబ్రహింపట్నం ఎస్ ఐ అనిల్ సిబ్బంది అరెస్ట్ చేసి పోలిస్ స్టెషన్ కు తరలించి హైదరాబాద్ తరలకుండా ముందస్తు నిర్బంధం చేశారు.స్వంత పుచికత్ పైన వదిలేశారు. ఈ సందర్భంగా తాజా మాజీ సర్పంచులు మాట్లాడుతూ తమ గ్రామాల్లో అప్పు చేసి మరీ అభివృద్ధి చేస్తే రావాల్సిన పెండింగ్ బిల్లులు అందుబాటు వారి హక్కుల సంరక్షణకు భంగం వాటిల్ల చేసి కాంగ్రెస్ ప్రభుత్వం వారిని అక్రమ ముందస్తు అరెస్టు చేయడం సరికాదని, ప్రభుత్వం నుండి వారికి రావలసిన పెండింగ్ బకాయిలను వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు.అరెస్ట్ అయిన వారిలో పీసు తిరుపతి రెడ్డి, సంఘం సాగర్ ,సున్నం సత్యం, కల్లెడ గంగాధర్,అసతి పెద్ద రాజం,కోప్పెల శ్రీనివాస్,సుద్దల జగన్ తదితరులు ఉన్నారు.

# సమస్యల పరిష్కారానికి ప్రజావాణి కార్యక్రమం

**-ఇబ్రహింపట్నం తహశీల్దార్ ప్రసాద్**

**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం నవంబర్ (04) :** సమస్యల పరిష్కారానికి ప్రజావాణి కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని జగిత్యాల ఇబ్రహీంపట్నం తాహసిల్దార్ ప్రసాద్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని తాహసిల్ కార్యాలయంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమానికి పలు శాఖల అధికారులు హాజరయ్యారు ఈ సందర్భంగా తాహసిల్దార్ మాట్లాడుతూ మండలం లోని ఆయా గ్రామాల ప్రజలు తమ సమస్యలు ఉంటే నేరుగా ప్రతి సోమ వారం నిర్వహించే ప్రజావాణి కార్యక్ర మానికి విచ్చేసి సంబంధిత శాఖ అధికా రులకు వినతిపత్రం సమర్పిస్తే సమస్య లు పరిష్కారానికి సులభతరం అవుతుం దని తాహసిల్దార్ సూచిం చారు.ఈ



కార్యక్రమంలోపలు శాఖల అది కారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీని కలిసిన స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్



**చురకలు విలేకరి, జగిత్యాల, నవంబర్ 4 :** జగిత్యాల జిల్లా పోక్సో కోర్టు స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా నియమితులైన సీనియర్ న్యాయవాది చీటి రామకృష్ణ రావు సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పిపి రామకృష్ణ రావు ఎస్పీ అశోక్ కుమార్ కు మొక్కను అందించారు.

## చేప పిల్లల సీడ్ పంపిణీ



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం నవంబర్ (04) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో మచ్చ కార్మికుల అభివృద్ధి కోసం మత్స్య శాఖ ఆధ్వర్యంలో వచ్చిన చేప పిల్లల సీడును సోమవారం ఇబ్రహీంపట్నం తాహసిల్దార్ ప్రసాద్, ఎంపీడీవో చంద్రశేఖర్ లు మచ్చ కార్మికులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండలంలోని ఆయా గ్రామాలలోని 35 చెరువులు, కుంటలలో సీడును వేయనున్నట్లు మచ్చ కార్మికులు తెలిపారు.ఈకార్యక్రమంలో నాయుడు కల్లెడ శేఖర్,వేంపెట్ గంగధర్,వాల్టోట్ నరేష్, కల్లెడ సాయికృష్ణ, కల్లెడ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌ను కలిసిన నూతన డీ ఎంహెచ్ వో



**చురకలు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 4 :** జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఆడిటోరియంలో కలెక్టర్ పమే లా సత్పతిని నూతన డీఎంహెచ్ఓ వెంకటరమణ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు.ఈయన గతంలో వరంగల్ జిల్లాలో డిఎంహెచ్ఓ గా పనిచేశారు. ఇక్కడ ఇన్ చార్జి డీఎంహెచ్ వోగా పనిచేస్తున్న సుజాత హైదరాబాద్ వెళ్ళనున్నారు.

# పగడ్బందీగా సర్వే నిర్వహించాలి

**-ఎన్యూమరేటర్లకు అవగాహన కార్యక్రమం లో ఇబ్రహింపట్నం తహసీల్దార్ ప్రసాద్,ఎంపిడిఓ చంద్రశేఖర్**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం నవంబర్ (04) :** ఇంటింటి సర్వేను పగడ్బందీగా నిర్వహించాలని ఇబ్రహిం పట్నం తహసీల్దార్ ప్రసాద్,ఎంపిడిఓ చంద్రశేఖర్ అన్నారు. జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో సోమవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించబోతున్న టువంటి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వ పై మండల స్థాయి ఎన్యూమరేటర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.తహశీల్దార్, ఎంపీడీవో మాట్లాడుతూ ఈ సర్వే అన్ని ప్రభుత్వ పథకాల అమలులో కీలక పాత్ర పోషిస్తుందని ఎటువంటి తప్పులు లేకుండా త్వరగా పూర్తి చేయాలని ప్రభుత్వ ఉపాధ్యాయులను,అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమములో ఇబ్రహింపట్నం ఎంఇఓ బండారి మదు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ పాఠశాలలో తాగునీటి కొరత..?

**-సమీప కార్యాలయాల్లో దాహార్తి తీర్చుకుంటున్న విద్యార్థులు**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం నవంబర్ (04) :** విద్యార్థులకు దాహం వేస్తే పాఠశాలలో నీటి సౌకర్యం లేకపోవడంతో సమీప కార్యాలయాల్లోకి వచ్చి దాహార్తి తీర్చుకునే పరిస్థితి నెలకొంది.జగిత్యాల జిల్లా ఇబ్రహీం పట్నం మండల కేంద్రనికి చెందిన ఆదర్శ పాఠశాల పేరు ఆదర్శ పాఠశాలగా నిలుస్తుంది. విద్యార్థులకు కనీసం తాగునీరు సైతం ఉండడం లేదు. తరుచుగా మధ్యాహ్న భోజన విరామంలో విద్యార్థులు ఆహారం భుజిం చిన తర్వాత,సాయంత్రం సమయం లో తాగునీరు లేక సమీపంలోని తహసీల్దార్ కార్యాలయం,మండల పరిషత్ కార్యాలయానికి లేదా,శుద్ధజల కేంద్రానికి వెళ్లి దాహార్తి తీర్చుకుంటున్నారు. తాగునీరు కోసం భోరు వేసీ శుద్ధజలం ఉచటం లేదని విధ్యర్థులు చెబుతున్నారు.ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఆదర్శ పాఠశాలలో శుద్ధజల కేంద్రం లోనిరు అందుబాటులో ఉండేలచుసి విద్యార్థుల తాగునీటి ఇక్కట్లు తీర్చాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కోరుతున్నారు.

# ర్యాగింగ్ చేయడం చట్టరీత్య నేరం

**-ఉత్తమ డాక్టర్లుగా ఎదిగి జిల్లా వైద్య కళాశాలకు మంచి పేరు తీసుకురావాలి -జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**



**చురకలు ప్రతినిధి వేములవాడ నవంబర్ 04 :** సోమవారం సిరిసిల్ల పట్టణ పరిధిలోని ప్రభుత్వ వైద్య కళాశాలలో మహిళల రక్షణ,ఈవ్ టీజింగ్,ర్యాగింగ్, గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలపై విద్యార్థిని విద్యార్థులకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరై దిశానిర్దేశం చేసిన జిల్లా ఎస్పీ ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు ర్యాగింగ్, గంజాయి, డ్రగ్స్ లాంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ ఉత్తమ డాక్టర్లుగా ఎదిగి జిల్లా ప్రభుత్వ వైద్య కళాశాలకు మంచి పేరుతీసుకరావలన్నారు. విద్యా సంస్థల్లో యాంటీ ర్యాగింగ్ కమిటీలు ఏర్పాటు చేసి ర్యాగింగ్ మొదటి దశలోనే కట్టడి చేయాలని,కళాశాల యాజమాన్యాలు విద్యార్థుల అలవాట్లను, నడవడికను ఎప్పటికప్పుడు గమనించాలని తెలిపినారు. విద్యార్థులు ర్యాగింగ్ చేస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని,తోటి విద్యార్థులతో అసభ్యంగా ప్రవర్తించడం,వారిని ఇబ్బందులకు గురి చేయడం మంచి విద్యార్థి లక్ష్యం కాదని తెలిపారు. విద్యార్థులు సీనియర్స్, జూనియర్స్ అనేది లేకుండా స్నేహపూర్వకంగా కలిసి మెలిసి విద్యనభ్యసించి ఉన్నత లక్ష్యాలు చేరుకోవాలని సూచించారు. ర్యాగింగ్ చేయడం నేరమని,ఎవరైనా ర్యాగింగ్‌కు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.ర్యాగింగ్ కు పాల్పడే వారి వివరాలను డయల్ 100 కు తెలియజేసి సమాచారం అందించాలన్నారు.గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలాంటి వ్యసనాలకు బానిసై విద్యార్థులు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని, తల్లిదండ్రులు మీపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. విద్యార్థినిలు మహిళలు మౌనం విడి ముందుకు వచ్చి సమస్యలు పరిష్కరించుకోవాలని,నిర్భయంగా ముందుకు వచ్చి మీ సమస్యలను చెప్పుకున్నప్పుడే మరింత భద్రత కల్పించగలువుతామని,మహిళలు,విద్యార్థినిలు జిల్లా షీ టీమ్ నెంబర్ 8712656425 కు పిర్యాదు చేసినచో వారి మీద చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని అన్నారు.పిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని అన్నారు.ఈ సమావేశంలో డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మీనారాయణ, కళాశాల యాజమాన్యం, విద్యార్థిలు పాల్గొన్నారు.

# జగిత్యాల మాతాశిశు కేంద్రంలో నవజాత శిశువులు తారుమారు

**-ఒకరి శిశువును మరొకరికి అప్పగించిన ఆస్పత్రి సిబ్బంది**




**చురకలు ప్రతినిధి, జగిత్యాల, నవంబర్ 4 :** జగిత్యాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మాతాశిశు కేంద్రంలో సోమవారం ఆస్పత్రి వైద్య సిబ్బంది నిర్లక్ష్యంతో నవజాత శిశువులు తారుమారు అయ్యారు. ప్రసవం అనంతరం సిబ్బంది ఒకరి శిశువును మరోకరి ఇచ్చారని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. బీర్పూర్ మండలంలోని మంగేళ గ్రామానికి చెందిన ప్రసన్న అనే మహిళ పురటి నొప్పులతో మాతాశిశు కేంద్రంలో చేరగా, అదే సమయంలో మరో గర్భిణీకి వైద్యులు, వైద్యసిబ్బంది సోమవారం ప్రసవం చేయగా ఒకరి శిశువును మరొకరికి అప్పగించడంతో నవజాత శిశువులు తారుమారు అయ్యారు. కొద్దిసేపటి తర్వాత ఆస్పత్రి సిబ్బంది నవజాత శిశువులకు వేసే ట్యాగ్‌ను చూసి తప్పిదాన్ని గుర్తించి ఎవరి శిశువును వారికి అప్పగించారు. వైద్య సిబ్బంది నిర్లక్ష్యంతో నవజాత శిశువులు తారుమారు కావడంతో ప్రసన్న భర్త ఆస్పత్రి సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశాడు. నిర్లక్ష్యానికి కారకులైన సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విషయమై ఆర్ఎంఓ డా. సతీష్ ను వివరణ కోరగా నవజాత శిశువుల తారుమారు అయిన ఘటన వాస్తమని, ఈ విషయాన్ని సూపరింటెంట్ దృష్టికి తీసుకెళ్లి బాధ్యులపై చర్యలు తీసుకుంటామన్నారు.

# సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలి



**-ప్రజావాణిలో అదనపు కలెక్టర్ భీమ్యా నాయక్**

**చురకలు ప్రతినిధి వేములవాడ, నవంబర్ 4 :** ప్రజావాణిలో వచ్చే సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలని అదనపు కలెక్టర్ భీమ్యా నాయక్ ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం లోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి నిర్వహించి, ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడారు. ప్రజావాణిలో వచ్చే ప్రతి దరఖాస్తును నిర్ణీత సమయానికి పరిష్కరించాలని సూచించారు. మొత్తం 122 దరఖాస్తులు వచ్చాయి. రెవెన్యూ శాఖకు 56, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కు 18, ఉపాధి కల్పన శాఖకు 11,సిరిసిల్ల మున్సిపల్ కు 7, డీఆర్డీఓ, సెస్, సర్వే, ఎంపీడీఓ కొనరావుపేట కు మూడు చొప్పున, విద్యా శాఖ, ఎంపీడీఓ తంగళ్లపల్లి, గంభీరావుపేట, వేములవాడకు రెండు చొప్పున, కార్మిక శాఖ, జిల్లా సంక్షేమ అధికారి, ఆర్టీసీ సిరిసిల్ల, జిల్లా వైద్యాధికారి, లీడ్ బ్యాంక్ మేనేజర్, జిల్లా పంచాయతీ అధికారి, జిల్లా వ్యవసాయ అధికారి, ఎంపీడీఓ ఇల్లంతకుంట, వేములవాడ రూరల్, ఎల్లారెడ్డి పేటకు ఒకటి చొప్పున దరఖాస్తులు వచ్చాయి.ఈ కార్యక్రమంలో వేములవాడ ఆర్డీవో రాజేశ్వర్, ఆయా శాఖల ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన కార్యవర్గం ఎన్నిక



**చురకలు విలేకరి, కొడిమ్యాల, నవంబర్ 4 :** కొడిమ్యాల మండలంలోని అన్ని గ్రామాల ఆర్ఎంపి, పీఎంపీ ప్రథమ చికిత్స సంఘం ఎన్నికలు సోమవారం మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులుగా పులి వెంకటేష్ గౌడ్ ను, ప్రధాన కార్యదర్శిగా రామిడి సతీష్ రెడ్డి, కోశాధికారిగా కొండూరి ప్రవీణ్ కుమార్, ఎథిక్స్ కమిటీ చైర్మన్ గా దీకొండ ఆనందం, అధికార ప్రతినిధి గా చెన్నూరి గంగాధర్, గౌరవ అధ్యక్షులుగా బారాజు నరసింహారెడ్డి, ఉపాధ్యక్షులుగా మల్యాల మారుతి, శ్రీమంతుల చంద్రమౌళి, సహాయ కార్యదర్శులుగా రొక్కం రాజేందర్ రెడ్డి, సురుగు సుదర్శన్, సంయుక్త కార్యదర్శులుగా మొగిలిపాలెం శ్రీనివాస్, పోతుగంటి నరేష్, ప్రచార కార్యదర్శిగా తుపాకుల రాజ్ కుమార్, మీడియా విభాగం బర్ల నరేష్, గౌరవ సలహా దారులుగా రాగి సుధాకర్, రాజేశ్వర్ రెడ్డి, పులి మనోహర్, గుంటుక మధు, మసూద్, ఆంజనేయులు, లింగం కుమార్, కార్యవర్గ సభ్యులుగా మ్యాకల గంగాధర్, శేఖర్, అనిల్, సాయికు మార్, అరవింద్,అంజయ్య, ప్రసాద్, శ్రీహరి లను సంఘ సభ్యులు అందరూ కలిసి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.అధ్యక్షులు పులి వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన మిత్రుల సహకారంతో, సంఘ పెద్దల సహకారం సమిష్టి కృషితో సంఘాన్ని బలోపేతం చేసుకుంటూ కలిసిమెలిసి ఉండాలన్నారు.

# మాజీ సర్పంచులు అరెస్టు అప్రజాస్వామికం

**-మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్**



**చురకలు విలేకరి, జగిత్యాల, నవంబర్ 4 :** హైదరాబాద్లో తలపెట్టిన మాజీ సర్పంచుల పోరుబాటకు తరలివెళ్తున్న మాజీ సర్పంచులను అరెస్టు చేయడం అప్రజాస్వామికమని జగిత్యాల మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ అన్నారు. సోమవారం ఆమె మాట్లాడుతూ మాజీ సర్పంచులు పెండింగ్ బిల్లులు చెల్లించాలని కోరుతూ హైదరాబాద్లో పోరుబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారనే నెపంతో సోమవారం మాజీ సర్పంచులను ఎక్కడికక్కడే ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లకు తరలించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. మాజీ సర్పంచులకు రావాల్సిన పెండింగ్ బిల్లులను తక్షణమే చెల్లించాలని. రాష్ట్రంలో అసమర్థ పాలన కొనసాగుతుందని, ప్రజాపాలనలో ప్రశ్నిస్తే అరెస్టులు చేయడమే అనే ధోరణి కాంగ్రెస్ అవలభిస్తుందని, ప్రజాపాలన అంటే ఊరికి సేవ చేసిన సర్పంచులను అరెస్టు చేయడమా అని ప్రశ్నించారు. మాజీ సర్పంచులు అప్పులు చేసి అభివృద్ధి పనులు చేస్తే వారికి బిల్లులు చెల్లించకుండా ప్రభుత్వం అరెస్టు చేయడం సరికాదన్నారు.

# రైతులు విద్యుత్ ప్రమాదాల నివారణకు జాగ్రత్తలు పాటించాలి



**చురకలు విలేకరి, జగిత్యాల, నవంబర్ 4 :** రైతులు విద్యుత్ ప్రమాదాల నివారణకు జాగ్రత్తలు పాటించాలని జగిత్యాల విద్యుత్ శాఖ డివిజనల్ ఇంజనీర్ రాజిరెడ్డి అన్నారు. సోమవారం జగిత్యాల రూరల్ మండలంలోని పోలాస గ్రామంలో విద్యుత్ శాఖ పొలంబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డి ఈ రాజిరెడ్డి మాట్లాడుతూ...ట్రాన్స్ఫార్మర్ల ఫ్యూజులు పోతే విద్యుత్ సిబ్బందికి సమాచారం అందించాలని, రైతులు స్వయంగా ఫ్యూజులను మార్చవద్దన్నారు. రైతులు తమ బావుల వద్ద విద్యుత్ కనెక్షన్ స్టాటర్ బాక్సులకు కెపాసిటర్లు బిగించుకోవాలని, ట్రాన్స్ఫార్మర్లు కాలిపోకుండా తక్కువ సమయంలో ఎక్కువ నీరు వచ్చే విధంగా కెపాసిటర్ పని చేస్తుందని వివరించారు. రైతులు విద్యుత్ ప్రమాదాలకు గురి కాకుండా తగిన జాగ్రత్తలు వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏడిఈ జవహర్నాయక్, ఏఈ సుందర్ నాయక్, రైతులు, విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి



**చురకలు విలేకరి, మల్యాల, నవంబర్ 4 :** మల్యాల మండలంలోని ఆయా గ్రామాల్లో ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని, అన్ని రకాల సన్న ధాన్యానికి రూ.500 బోనస్ చెల్లించాలని కోరుతూ సోమవారం మల్యాల మండల బిజెపి నాయకులు తహసీల్దారు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు బింగి వేణు మాట్లాడుతూ గ్రామాల్లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కుప్పలుగా పేరుకపోయిందని, వెంటనే అధికారులు స్పందించి ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోళ్లలో చేస్తున్న ప్రకటనలకు, ఆచరణలో పొంతన లేకుండా పోయిందని, రైతుల పంట కొనుగోళ్లలో ప్రభుత్వం ఏలాంటి ఆంక్షలు పెట్టకుండా పూర్తిస్థాయిలో పంటలను కొనుగోలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొట్ల ప్రసాద్, గాజుల మల్లేశం, సంగని రవి, సురేష్, కల్లేటి రమేష్ యాదవ్, లక్ష్మారెడ్డి, రావర్ల రాములు, వెంకటస్వామి, జనగాం రాములు, గంగాధర్, రాజన్న, లక్ష్మారెడ్డి, చిన్న మల్లేశం, తిరుపతి, మహిపాల్ రెడ్డి, నవీన్, మల్లేశం గౌడ్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళల భద్రత షీ టీం లక్ష్యం




**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ నవంబర్ 4 :** మహిళల భద్రతే షీ టీం లక్ష్యమని షి టీం ఇన్చార్జి స్నేహలత అన్నారు. సోమవారం రామగుండం సి.పి ఆదేశాల మేరకు,అప్పన్నపేట లోని జడ్పీహెచ్ఎస్ హై స్కూల్ విద్యార్థలకు షీ టీం అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. అందులో భాగంగా షీ టీం మెంబర్ స్నేహలత మాట్లాడుతూ మహిళల భద్రత మరియు ఆన్లైన్ మోసాలపై మరియు ఆంటీ డ్రగ్స్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్ మరియు ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందని , ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు ,లోన్ యాప్స్ గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని, ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని, అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని తెలిపారు. మరియు ఆకతాయిల నుండి ఎలా రక్షణగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో షీ టీం సిబ్బంది సురేష్ మరియు హెడ్ మాస్టర్ పురుషోత్తం, ఉపాధ్యాయురాలు విజయరాణి ఉపాధ్యాయులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

# ఓ సి పి 1. ప్రాజెక్టు అధికారి రాధాకృష్ణ కార్మికుల పక్షపాతి

**-ప్రాజెక్ట్ అధికారి రాధాకృష్ణ కి ఘన సన్మానం**

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ నవంబర్ 4 :** రామగుండం సింగరేణి సంస్థ ఆర్ జి 3. లోని ఓసిపి1. ప్రాజెక్టు అధికారి రాధాకృష్ణ సింగరేణి కార్మికుల పక్షపాతి అని పలువురు వ్యాఖ్యానించారు.ఓసిపి మైన్ 1.బేస్ వర్కుషాప్ లో రాధాకృష్ణ ప్రాజెక్ట్ అధికారి జనరల్ మేనేజర్ గా పదోన్నతి పై కొత్తగూడెం కార్పొరేట్ ఎస్టేట్ కు బదిలీ పై వెళ్తున్న సందర్భంగా తోటి అధికారులు. కార్మిక సంఘాలు ఉద్యోగులందరు ఘనంగా సత్కరించారు. వక్తలందరు రాధాకృష్ణ సేవలు కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులతో ఉండి రికార్డు స్థాయిలో బొగ్గు ఉత్పత్తిని తేవడం జరిగిందని పలువురు కొనియాడారు. అలాగే ఓసిపి మైండ్ ఒకటికి ఫైవ్ స్టార్ తెప్పించిన ఘనత రాధాకృష్ణకి దక్కిందని అన్నారు. మళ్లీ రామగుండం ప్రాంతానికి జిఎం గా రావాలని పలువురు ఆకాంక్షించారు. సీనియర్ పి ఒ వడ్లకొండ సునీల్ ప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం లో ఎస్ ఓ ఎమ్ ఉదయ్ హరిజన్ . ప్రాజెక్ట్ ఇంజనీర్ ఉదయ్



భాస్కర్ . హెచ్ ఓ డి .జి. సత్యనారాయణ కమాన్ పూర్ లైన్స్ క్లబ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు లయన్ సాన రామకృష్ణారెడ్డి లయన్ నల్లవెల్లి శంకర్ లయన్ అనగానే లక్ష్మిరాజ్యం ఇతర అధికారులు. నాయకులు గడ్డం తిరుపతి. ఎనగందుల సదానందం. నక్క రమేష్ నరిమెట్ల . శ్రీనివాస్ జక్కుల దామోదర్ రావు. పంజాల వెంకటేశ్వర్లు కాంతాల కిషన్ రెడ్డి తుంగపిండి ఆనంద్ వర్కమెన్ ఇన్స్పెక్టర్లు సేఫ్టీ. మైన్ కమిటీ మెంబెర్స్ కాంట్రాక్టు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు.

# బిఆర్ఎస్ బిజెపి పార్టీలు కలిసి ధర్నా చేయడం నీచాతీ నీచం

**-కాంటాలు పెట్టడం ఆలస్యమైనందుకు రైతులను క్షమాపణ కోరుతాం**

**-మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోమ్మాటి నరసయ్య, నాయకులు రొద్ద రామచంద్రం**

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట నవంబర్ 04 :** బిఆర్ఎస్ బిజెపి పార్టీలు కలిసి ధర్నా చేయడం నీచాతీ నీచమని కాంటాలు పెట్టడం ఆలస్యమె నందుకు రైతులను క్షమాపణ కోరు తామని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోమ్మాటి నరసయ్య నాయకులు రొద్ద రామచంద్రం అన్నా రు.ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి మాట్లాడుతూ రైతుల గురించి ధర్నా చేసిన రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ కేంద్రంలో బిజెపి పార్టీ



10 సంవత్సరాలు అధికారంలో ఉండి రైతుల గురించి పట్టించుకున్న పాపాన పోలేదన్నారు.గతంలో వర్షాలకు వరి ధాన్యం మొలకెత్తితే రైతుల పక్షాన పోరాడింది 10 సంవత్సరాలు ధర్నాలు రాస్తారోకోలు చేసింది కాంగ్రెస్ పార్టీ అని ఆయన గుర్తు చేశారు , కాంగ్రెస్ పార్టీ నాయకులు రోడ్డ రామచంద్రం మాట్లాడుతూ ఈ రెండు పార్టీలు రైతుల గురించి పట్టించుకున్న పాపాన పోలేదని విమర్శించారు.బిజెపి కేంద్ర ప్రభుత్వం ఢిల్లీలో జంతర్ మంతర్ లో రైతులు న్యాయమైన డిమాండ్లతో పోరాటం చేస్తే ఉక్కు పాదం మోపి చాలా మందిని హింసలకు గురి చేసిందని ఇది భారతదేశ ప్రజలందరికీ తెలుసునని ప్రస్తుతం రెండు పార్టీలు రైతులను మోసం చేసిన పార్టీ లే నని ఆయన విమర్శించారు. కలెక్టర్ అలాట్ చేసిన తర్వాత ధర్నా చేయడం వారి చౌక బారు రాజకీయాలకు నిదర్శనం అని అన్నారు.బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోమ్మాటీ నర్సయ్య మాట్లాడుతూ కాంటాలు స్టార్ట్ చెప్పినప్పటికీ వారు ధర్నాలు చేయడం ఏమీటనీ ఆయన ప్రశ్నించారు.కాంటా చేయడం ఆలస్య మైనందుకు రైతులకు క్షమిం చాలని ఆయన కోరారు.గత పది సంవత్సరాల నుంచి రైతులపై లేని ప్రేమ బిఆర్ఎస్ బిజెపి పార్టీలకు ఇప్పుడు ఎందుకు గుర్తుకొచ్చిందని ఆయన ప్రశ్నించా రు.సన్నం వడ్లు పండించిన రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని ప్రభుత్వం సన్న వడ్లను కొనుగోలు చేసి తీరుతుందని ఆయన చెప్పారు.కొనుగోలు కేంద్రాలలో నాణ్యమైన వడ్లను రైతులు 40 కిలోల 600 గ్రాములు కంటా తూకం వేసి ప్రభుత్వ మద్దతు ధరను పొందాలని ఆయన కోరారు.1100 కోట్ల రూపాయలు రైస్ మిల్లర్లు ప్రభుత్వానికి చెల్లించవలసి ఉందని దీంతోనే ప్రభుత్వానికి రైస్ మిల్లర్లకు చెల్లింపు విషయములో మాట్లాడుకోవడం వల్ల కొనుగోళ్ళు ఆలస్యం అయిందని ఆయన చెప్పారు.జిల్లా కలెక్టర్ అలాట్ చేసిన రైస్ మిల్లర్లు కొనుగోళ్ళను వేగవంతం చేయాలని రైతులు అందుకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు షేక్ గౌస్ బాయి ,చేకూరి రాజేశం గుప్తా, లింగం గౌడ్ గిరిదర్ రెడ్డి , వంగ మల్లారెడ్డి ,గంగయ్య యాదవ్, మండల మహిళా అధ్యక్షురాలు లత , కార్యదర్శి జ్యోతి, ఏఎంసీ వైస్ ప్రెసిడెంట్ గుండాడి రామిరెడ్డి , డైరెక్టర్లు మెండె శ్రీనివాస్ యాదవ్ మేడిపల్లి రవీందర్, పొన్నాల తిరుపతిరెడ్డి గణపతి నాయక్,మర్రి నారాయణరెడ్డి , బుచ్చాగౌడ్ , మాజీ సర్పంచ్ ముక్క శంకర్, యూత్ మండల అధ్యక్షులు బానోతు రాజు నాయక్ , అనవేణి రవి యాదవ్. సీనియర్ నాయకులు కొత్తపల్లి దేవయ్య, గుర్రపు రాములు బండారి బాల్ రెడ్డి , నాయకులు సిర్రం నాగరాజు యాదవ్ , ఎడ్ల రాజ్ కుమార్, చెరుకు ఎల్లయ్య యాదవ్, ఉప్పుల రవి మద్దుల పద్మారెడ్డి , నంది కిషన్ , పందిర్ల శ్రీనివాస్ గౌడ్, గంట ఆంజాగౌడ్, సిరిపురం మహేందర్ , శ్రీకాంత్ రమేష్ గౌడ్, రెడ్డి హిమామ్ బాయి , పొన్నాల మల్లారెడ్డి సత్తయ్య , దండు శ్రీనివాస్, గణపతి జాదవ్ మున్ని నాయక్ , మిర్యాలకర్ చందు, పట్టన మైనార్టీ అధ్యక్షులు నిజాం ,గుడ్ల శ్రీనివాస్ ఇలియాస్, తదితరులు పాల్గొన్నారు.

## అశోక్‌ను పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట నవంబర్ 04 :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని కెడీసీసీ బ్యాంకులో గోల్డు అప్రైజర్ శ్రీ గాద అశోక్ చారి గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్న ఆయనను బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోమ్మాటీ నరసయ్య సోమవారం తన స్వగృహంలో పరామర్శించారు. శ్రీగాద అశోక్ ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని కె డిసిసి బ్యాంకు లో గోల్డ్ అప్రైజర్ గా పనిచేస్తున్నారు, ఆయన డ్యూటీ చేస్తున్న సమయంలో గుండె పోటు రావడంతో బ్యాంకు సిబ్బంది అతని కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వగా వెంటనే అతనిని అతని కుటుంబ సభ్యులు కరీంనగర్ లోని మెడికోవర్ ఆసుపత్రికి తరలించారు.మెడికోవర్ ఆసుపత్రి లో ఆయనకు స్టంట్ వేసి చికిత్సా చేశారు, ప్రస్తుతం కోలుకుంటున్నారు , ఆసుపత్రి నుంచి ఇంటికి రాగా ఈ విషయం తెలుసుకొని బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోమ్మాటి నరసయ్య తో కలిసి ఎఎంసి వైస్ ప్రెసిడెంట్ గుండాడి రాంరెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు షేక్ గౌస్ బాయి , కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారి బాల్ రెడ్డి, గంట బుచ్చాగౌడ్, సీనియర్ జర్నలిస్టు ఎధురుగట్ల ముత్తయ్య గౌడ్ లు వెళ్లి పరామర్శించారు.

## సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులకు బోనస్ చెల్లించాలి

**-కార్మిక సంఘం అధ్యక్షుడు బయపు మనోహర్ రెడ్డి**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ నవంబర్ 4 :** (బసంత్ నగర్ )పాలకుర్తి మండలం బసంత్ నగర్ లోని కేసోరం సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులకు వెంటనే బోనస్ చెల్లించాలని పర్మనెంట్ కార్మికుల సంఘం అధ్యక్షుడు బయ్యపు మనోహర్ రెడ్డి యజమాన్యాన్ని డిమాండ్ చేశారు. 7 ఫ్యాక్టరీ కార్మికులకు ఇవ్వాల్సిన బోనస్ ఇప్పటివరకు రాకపోవడంతో సోమవారం పర్మినెంట్ మరియు బేసిక్ ట్రేని కార్మికుల సమక్షంలో భయపు మనోహర్ రెడ్డి యజమాన్యం చే చర్చలు జరపడం జరిగింది. యాజమాన్యం నుండి ఎటువంటి సానుకూలత రాకపోవడంతో మెరుగైన బోనస్ చెల్లించాలని కోరుతూ కేశరం సిమెంట్ ఫ్యాక్టరీ గేటు వద్ద కార్మికుల మద్దతుతో రిలే నిరాహార దీక్ష ప్రారంభించారు. ఈ నిరాహార దీక్షకు ఫ్యాక్టరీ మరియు మైన్స్ పవర్ ప్లాంట్లలో పర్మనెంట్ బేసిక్ ట్రైనింగ్ కార్మికులు యూనియన్ నాయకులు మెరుగైన బోనస్ సాధించేందుకు వారు తీసుకునే ప్రతి కార్యక్రమానికి సంపూర్ణ మద్దతు ఉంటుందని కార్మికులు ప్రకటించారు. అలాగే యజమాన్యం ఒంటెద్దు పోకడ మాని వెంటనే కార్మికులకు బోనస్ ఇవ్వాలని మనోహర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో కార్మికులు కార్మిక సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మెనూ పాటించని వార్డెన్లపై చర్యలు తీసుకోవాలి



**చురకలు విలేకరి, జగిత్యాల, నవంబర్ 4 :** జగిత్యాల జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ హాస్టళ్లలో మెనూ పాటించని వార్డెన్లపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం ఏఐఎస్ఎఫ్ నాయకులు ప్రజావాణిలో కలెక్టర్కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ కార్యదర్శి మచ్చ నితిన్ మాట్లాడుతూ ప్రభుత్వ హాస్టళ్లలో మెనూ ప్రకారం.విద్యార్థులకు భోజనం అందించడం లేదని, జిల్లా స్థాయి అధికారుల కనీస పర్యవేక్షణ లేకుండా తొత్తులకు మారి వార్డెన్లకు సహకరిస్తున్నారని, వంటసామాగ్రి, కూరగాయల్లో నాణ్యత లోపించిన పట్టించు కోవడం లేదని ఆరోపించారు. చలి తీవ్రత పెరుగుతున్న దృష్ట్యా విద్యార్థులకు ముందుస్తుగా దుప్పట్లు పంపిణీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు తోట రాజేష్. ప్రణయ్, అరుణకుమార్. నరేష్, రాకేష్ పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాల్లో రైతులకు సౌకర్యాలు కల్పించాలి

**-కొనుగోలు కేంద్రాల్లోనే రైతులకు మద్దతు ధర**
**-జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్**



**చురకలు విలేకరి, రాయికల్, నవంబర్ 4 :** వరి కొనుగోలు కేంద్రాల్లో రైతులకు సౌకర్యాలు కల్పించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అన్నారు. సోమవారం రాయికల్ మండలంలోని రామాజీపేట, మైతాపూర్ గ్రామాల్లో వరి కొనుగోలు కేంద్రాన్ని ఆకాస్మాత్తుగా తనిఖీ చేశారు.కొనుగోలు కేంద్రాల్లో రైతులకు విద్యుత్తు,త్రాగునీరు, చలవ పందిరీలు,గన్ని సంచులు,ధాన్యం ఆరబోసేందుకు స్థలం సమకూర్చడం వంటివి రైతులకు అందుబాటులో ఉండాలన్నారు.మాచర్ వచ్చిన రైతుల ధాన్యాలు తూకం వేసి ధాన్యాన్ని తరలించాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లోని రైతులకు మద్య ధర లభిస్తుందని దళారులను నమ్మి మోసపోవద్దన్నారు. ప్రభుత్వం రైతుల పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తూ మద్దతు ధర అందిస్తుందని తప్ప తాలూ లేకుండా కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకురావాలన్నారు. కేంద్రాల్లో తూకానికి అందుబాటులో ఉన్న ధాన్యాన్ని పరిశీలించి వరి ధాన్యాన్ని మ్యాచర్ తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డిఓ మధుసూదన్, తహసిల్దార్ ఖయ్యూం మార్కెట్ కమిటీ చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి, సీఈవో ఎలిగేటి రవి, సంబంధిత అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అడ్లూరి చొరువతో స్థంబంపల్లి చెరువుకు జలకళ



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, నవంబర్ 04 :** ఎస్ ఆర్ ఎస్ పి ప్రాజెక్టు డి 53 కెనాల్ ద్వార జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం స్థంబంపల్లి పెద్దచెరువులోకి నీటిని తరలించ డంతో దాదాపు 2 ఫీట్ల వరకు నీటి సామర్థ్యం పెరిగి జలకళ సంతరిం చుకుంది. అరకొర వర్షాలకారణం గా చెరువులోకి సమృద్ధిగా నీరు రాకపోవడంతో చెరువు క్రింది పంట పొలాలకు సాగునీరు అందక పోవడంతో పాశిగామ,స్థంబం పల్లి, వెంకటాపూర్, రైతులు ధర్మపురి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను కలిసి సాగునీ టి కోసం విన్నవించుకోగా వెంటనే స్పందించిన అడ్లూరి ఎస్ ఆర్ ఎస్ పి అధికారులతో మాట్లాడి స్థంభం పల్లి చెరువులో నీటిని నింపాలని ఆదేశించడంతో గత 5 రోజులుగా డి 53 కాలువ ద్వారా నీటిని విడు దల చేసిన స్థంబంపల్లి చెరువు లో కి తరలించడంతో చెరువులోకి నీరు చేరి జలకళ సంతరించుకుం ది. దీనితో చెరువు క్రింద రెండు పంటలకు సాగునీరు అందే అవకాశం ఉండడంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తూ ప్రభుత్వ విప్‌కి కృతజ్ఞతలు తెలిపారు.

# సీనియర్ సిటీజేన్లు సమాజానికి మార్గదర్శకులు

**-జగిత్యాల అడిషనల్ కలెక్టర్ బిఎస్.లత**



**చురకలు విలేకరి, జగిత్యాల, నవంబర్ 4 :** సీనియర్ సిటీజేన్లు సమాజానికి మార్గదర్శకులని అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) బి.ఎస్.లత అన్నారు. సోమవారం అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) గా బాధ్యతలు చేపట్టిన బి.ఎస్.లతను అడిషనల్ కలెక్టర్ ఛాంబర్ లో సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో అసోసియేషన్ జిల్లా,డివిజన్,మండలాల ప్రతినిధులు కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ ముద్రించిన పిలుపు పుస్తకాలను అడిషనల్ కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లాలో సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ చేస్తున్న సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గౌరిశెట్టి విష్వనాథం,కోశాధికారి వెల్ముల ప్రకాష్ రావు,ఎం.డి.యాకూబ్, బాలయ్య, ఎం.డి.ఎక్బాల్,ఎం.డి.జాఫర్,జగిత్యాల, కోరుట్ల,మెట్ పల్లి డివిజన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# రుణమాఫీ అయ్యేలా చర్యల చేపట్టాలి


**-రాష్ట్ర వ్యవసాయ కమిషనర్ కు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి లేఖ**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, నవంబర్ 4 :** రుణమాఫీ జరుగని రైతులకు రుణమాఫీ అయ్యేలా చర్యల చేపట్టాలని రాష్ట్ర వ్యవసాయ కమిషనర్ కు పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సోమవారం లేఖ రాశారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులను రుణ విముక్తులను చేయాలనే సంకల్పంతో రెండు లక్షల వరకు పంట రుణమాఫీ చేసినప్పటికి క్షేత్రస్థాయిలో అర్హులైన రైతులకు సైతం రుణమాఫీ కావడం లేదని రైతులు ఆందోళన చెందిన నేపథ్యంలో ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకొని, అర్హులైనప్పటికి రుణమాఫీ జరుగని రైతుల కోసం ప్రత్యేకంగా జాబితా రూపొందించి, ఆయా బ్యాంకుల పరిధిలోని రైతులకు రుణమాఫీ చేసే చర్యలు చేపట్టిన విషయం తెలిసిందేనని అన్నారు. రాయికల్ మండలం మైతాపూర్, కోరుట్ల మండలం పైడిమడుగు, మల్లాపూర్ మండలం మొగిలిపేట గ్రామంలోని కెనరా బ్యాంకులో పంట రుణాలు పొందిన రైతులకు ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీ జరగలేదని రైతులు తన దృష్టికి తీసుకువచ్చారని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి తెలిపారు. ప్రతి సంవత్సరం పంట రుణాలు రెన్యూవల్ చేసుకుంటున్న ప్పటికి పంట రుణాలు మాఫీ కాలేదని రైతులు ఆందోళన చెందుతున్నారని ఆయన ముఖ్యమంత్రికి రాసిన లేఖలో వివరించారు. బ్యాంకు అధికారుల తప్పిదంతో అర్హులైన రైతులు పంట రుణాలు మాఫీ పొందలేకపోయారని, పంట రుణమాఫీ పోర్టల్లో పరిశీలించగా, అర్హులైన రైతుల జాబితాను బ్యాంకు అధికారులు పంపలేదని తెలిసిందన్నారు. మొగిలిపేటలోని కెనరా బ్యాంకు పరిధిలోని రైతులు పంట రుణాలకు అర్హులని బ్యాంకు మేనేజర్ సైతం ధృవీకరించిన విషయాన్ని పరిగణలోకి తీసుకుంటూ, విచారణ చేపట్టి, అర్హులైన రైతులకు పంట రుణాలు మాఫీ జరిగే విధంగా తగు ఆదేశాలు జారీ చేయడంతోపాటు బ్యాంకు అధికారుల నిర్లక్ష్యంపై చర్యలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ కమిషనర్ కు లేఖలో సూచించారు. ఎమ్మెల్సీ సంబంధిత లేఖ కాపీని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ కూడా అందజేశారు.

## విద్యారంగానికి ప్రాధాన్యత కల్పిస్తున్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం

**-గురుకులాల్లో మెస్ చార్జీల పెంపు హర్షణీయం**




**చురకలు ప్రతినిధి వేములవాడ నవంబర్ 04 :** వేములవాడ: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి ప్రాధాన్యత కల్పిస్తూ  రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గిరిజన గురుకులాల్లోని విద్యార్థులకు డైట్,కాస్మోటిక్ చార్జీలు పెంచడం హర్షణీయమని,మానాల వేములవాడ గిరిజన గురుకుల పాఠశాల బాలికలు విద్యార్థినులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు మానాల గిరిజన గురుకుల పాఠశాల బాలికలు ప్రిన్సిపాల్ ప్రతిభ విద్యార్థుల పక్షాన  ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్సీ



**చురకలు విలేకరి, రాయికల్, నవంబర్ 4 :** రాయికల్ పట్టణానికి చెందిన పాత్రికేయులు చింతకుంట సాయికుమార్ తండ్రి చింతకుంట గంగారం, మైనార్టీ నాయకులు రావుఫ్ భార్య ఫర్హీన బేగం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాలను కరీంనగర్ పట్టభద్రులు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సోమవారం పరామర్శించారు. వీరి వెంట కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి,ప్రధాన కార్యదర్శి గుర్రం మహేందర్ గౌడ్,జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కొయ్యేడి మహిపాల్,ఆలయ చైర్మన్ లు దాసరి గంగాధర్,నాయకులు బాపురపు నర్సయ్య,దివాకర్ రెడ్డి,షకీర్,కడకుంట్ల నరేష్, మొబిన్,ఇంతియాజ్,రాకేష్ నాయక్,తలారి రాజేష్, మండ రమేష్, రాజేందర్, నరసింహారెడ్డి, అశోక్, నాగరాజు, రాజీవ్,శివ,రాజేష్ , సంతోష్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## చేప పిల్లల పంపిణీ



**చురకలు విలేకరి, మల్లాపూర్, నవంబర్ 4 :** మల్లాపూర్ మండల కేంద్రంలో మండల వ్యాప్తంగా చెరువులు, కుంటలలో మత్స్య కార్మికులు చేపలను పెంచేందుకుగాను సోమవారం మత్స్య శాఖ ఆధ్వర్యంలో అధికారులు గంగాధర్, గణేష్, రాజేందర్ లు మత్స్య కార్మికులకు 1,21,860 చేప పిల్లలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మత్స్యకారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా  శకుంతల దేవి జయంతి

**చురకలు విలేకరి, కొడిమ్యాల, నవంబర్ 4 :** కొడిమ్యాల మండలం కేంద్రంలోని ప్రభుత్వ మోడల్ స్కూల్, జూనియర్ కళాశాలలో శకుంతల దేవి జయంతిని  ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ బి. లావణ్య, గణిత ఉపాధ్యాయులు శకుంతల దేవి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రిన్సిపల్ మాట్లాడుతూ మానవ కంప్యూటర్ గా పేరుపొందిన శకుంతల దేవి లెక్కల పై పట్టు సాధించి వేగంగా లెక్కలు చేయడంలో కంప్యూటర్ ను  మించిపోయి మానవ కంప్యూటర్ గా పేరు పొందడం జరిగిందని, విద్యార్థులు గణితం పట్ల ఆసక్తిని చూపి జీవితంలో ఉన్నత స్థాయిని పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో గణిత ఉపాధ్యాయులు మహేందర్, శరణ్య, విద్యార్థులు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# వైద్యారోగ్యశాఖ అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష



**చురకలు విలేకరి, జగిత్యాల, నవంబర్ 4 :** జగిత్యాల జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారులతో సోమవారం జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ తన నివాసంలో జగిత్యాల నియోజకవర్గ వైద్య సేవలు,పలు అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ జగిత్యాల నియోజక వర్గంలో 33 ఆరోగ్య ఉప కేంద్రాలు మంజూరు అయ్యాయని, 20 ఆరోగ్య ఉప కేంద్రలకు భవనాలకు నిదులు కూడా మంజూరు కాగా భవన నిర్మాణాలు త్వరిత గతినచేపట్టాలని, పంచాయతీ అధికారులతో ఫోన్ లో మాట్లాడి టెండర్ ప్రక్రియ పూర్తి చేసి ప్రజలకు ఆరోగ్య ఉప కేంద్ర భవనాలను అందుబాటులోకి తీసుకురావడంలో చొరవ తీసుకోవాలన్నారు. రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలో సైతం ఆరోగ్య ఉప కేంద్రం ఏర్పాటుకు చొరవ తీసుకోవాలని జిల్లా వైద్య అధికారులతో సమీక్షలో తెలిపారు. జగిత్యాల నియోజకవర్గంలో పేదలకు నాన్యమైన వైద్య సేవలు అందించడం ప్రజా ప్రతినిధుల, అధికారుల భాధ్యత అని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ సమీయొద్దిన్, జిల్లా ప్రోగ్రాం అధికారి రవీందర్,వైద్య అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక పాఠశాలకు స్మార్ట్ టీవి బహుకరణ



**చురకలు విలేకరి, ధర్మపురి, నవంబర్ 4 :** ధర్మపురి మండలంలోని రాజారం గ్రామంలోని ప్రాథమిక పాఠశాల రాజారం పాఠశాల విద్యార్థుల విద్యావసరాల కోసం పాఠశాల పూర్వ విద్యార్థులు, 2001-02 ఎస్ఎస్సి మిత్రబృందం సుమారు 30వేల రూపాయల విలువ గల స్మార్ట్ టీ.వి బహుకరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాధు శ్రీకాంత్ మాట్లాడుతూ నేటికాలంలో సాంకేతిక సాధనాల వాడకం అనివార్యమని, వాటి వినియోగం వల్ల విద్యార్థుల అభ్యసన మెరుగవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ ధర్మపురి పాఠశాల సముదాయ ప్రధానోపాధ్యాయులు కొలిచాల శ్రీనివాస్, రాజారం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రావులపెల్లి వెంకటరమణ, అమ్మ ఆదర్శ పాఠశాల ఛైర్మన్ లక్ష్మి, ప్రజాప్రతినిధులు సొల్ల నరేష్, ఎ.మహేందర్,రంగు అశోక్, బండారి మురళి,పాఠశాల పూర్వ విద్యార్థులు, 2001-02 ఎస్ఎస్సి బ్యాచ్ మిత్రబృందం, పాఠశాల ఉపాధ్యాయ బృందం బండారి సతీష్,చుంచుకాల శ్వేతారాణి, చల్ల కృష్ణ మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని అమ్మి మద్దతు ధర పొందాలి

**-రైతులు దళారును నమ్మి మోసపోవద్దు**
**-పిఎసిఎస్ చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి**



**చురకలు విలేఖరి వీణవంక నవంబర్ 04 :** కరీంనగర్ జిల్లా వీణవంక మండల పరిధిలోని గంగారం ఎల్బాక , చల్లూరు, బొంతుపల్లితదితర గ్రామాలలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి అనంతరం వారు మాట్లాడుతూ.. మండల రైతులు సకాలంలో ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యాన్ని తీసుకోవచ్చి ప్రభుత్వం అందించే మద్దతు ధరను పొందాలని రైతుల సూచించారు. సన్న రకానికి 2320 రూపాయలు, దొడ్డ రకానికి ఏ గ్రేడ్ 2320, బీ గ్రేడ్ 2300 రూపాయలు మద్దతు ధర పొందాలని రైతులకు కోరారు. ప్రభుత్వ అందించే 500 రూపాయల బోనస్ పొందాలని అన్నారు. దళాలను నమ్మి మోసపోవద్దని అన్నారు. రైతులు పండించిన పంటను ఎలాంటి ఫంక్షన్ లేకుండా కొనుగోలు కేంద్రాల్లో ప్రభుత్వం కొనాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ పి ఎ సి ఎస్ చైర్మన్ మాడ సాధవరెడ్డి, డైరెక్టర్లు శ్రీనివాస్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, మాజీ సర్పంచ్ కొత్త రెడ్డి కాంతారెడ్డి, పుల్లూరి రాజ్ కుమార్, సీఈవో ప్రకాష్ రెడ్డి, రాజ్ కుమార్ ,కుమార్ ,హమాలి సంఘం నాయకుడు పిల్లి రవి యాదవ్, రైతులు పాల్గొన్నారు.

# మాలల సభను విజయవంతం చేసినందుకు అందరికీ ధన్యవాదాలు

**-మాల ఐక్యత అభివృద్ధి కమిటీ కో కన్వీనర్ అర్ష మల్లేశం**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 4 :** ఆదివారం మాలల ఐక్యత అభివృద్ధి సభకు ఉమ్మడి కరీంనగర్ లో పద్మనాయక కళ్యాణ మండపం లో జరిగిన సభకు ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండి మాలలు మాల ఉపకులాల సభ్యులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేసినందుకు వారందరికీ ప్రత్యేక ధన్యవాదలని మాలల ఐక్యత అభివృద్ధి కమిటీ కో కన్వీనర్ అర్ష మల్లేశం తెలిపారు. మాలల ఐక్యత అభివృద్ధి కమిటీ కన్వీనర్ ఈసారి జనార్ధన్ ఆధ్వర్యంలో కరీంనగర్ లో సభ జరిగిందన్నారు. సోమవారం స్థానిక ప్రెస్ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. హైదరాబాదులో డిసెంబరు ఒకటిన జరిగే భారీ బహిరంగ సభకు కరీంనగర్ ఉమ్మడి జిల్లా నుండి అధిక సంఖ్యలో మాలలు, ఉద్యోగులు న్యాయవాదులు, మేధావులు ఉప కులాలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు . మాలల ఐక్యత అభివృద్ధి కమిటీ కన్వీనర్ ,కో కన్వీనర్ ల ఆధ్వర్యంలో కోఆర్డినేషన్ జరుగుతుందన్నారు ఈ మీడియా సమావేశంలో మాలల ఐక్యత అభివృద్ధి కమిటీ సలహాదారులు నక్క రాజయ్య, మేడి రాజ వీరు, ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట కమిటీ రాష్ట్ర కో చైర్మన్ నల్లాల కనకరాజు, కుక్కల లక్ష్మీరాజం, సీనియర్ మాల సంఘాల నాయకులు మొగు రం.రమేష్, రొద్ద శ్రీనివాస్, దాసరి దశరథం, మద్దెల రాజేందర్, భైరం కుమార్, ఎలా దాసరి లింగయ్య, తీగుట్ల రమేష్ కుమార్, నాయిని అంజయ్య, గట్టపల్లి మల్లయ్య, గంటల మహేందర్, బిట్ల రవికుమార్ లు పాల్గొన్నారు.

## అదనపు కలెక్టర్‌ను కలిసిన పిఆర్టియూ నాయకులు



**చురకలు విలేకరి, జగిత్యాల, నవంబర్ 4 :** జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన బిఎస్. లతను సోమవారం పిఆర్టియు టిఎస్ జగిత్యాల జిల్లా నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బోయిన్ పల్లి ఆనందరావు, ప్రధాన కార్యదర్శి యాల అమర్ నాథ్ రెడ్డి, రైకల్ మండల అధ్యక్షుడు అంతడుపుల గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులతో వెట్టి చాకిరి

**-బాల్యం బుగ్గిపాలేనా..?**



**చురకలు విలేకరి, మల్లాపూర్, నవంబర్ 4 :** కూలినాలి చేసుకొని జీవనం కొనసాగించే నిరుపేద కుటుంబాల తల్లిదండ్రులు తమ పిల్లలు చదువుకోవాలనే ఉద్దేశంతో సర్కార్ బడులకు పంపితే వారితో వెట్టిచాకిరి చేయిస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వం బడీడు పిల్లలను బడిలో చేర్పించి నాణ్యమైన విద్యను అందించాలని కృషి చేస్తుంటే మల్లాపూర్ మండలంలోని మొగిలిపేట ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులతో వెట్టి చాకిరి చేయిస్తున్న సంఘటన వెలుగులోకి వచ్చింది. కాగా గతంలో ఈ పాఠశాలలో ఓ ఉపాధ్యాయుడు తన ఎలక్ట్రికల్ వాహనానికి చార్జింగ్ పెట్టుకొన్న సంఘటన వివాదాస్పదమైంది. బాల్యాన్ని బుగ్గిపాలు చేస్తున్న ఉపాధ్యాయులను శాఖపరమైన చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

## మీ సేవా కేంద్రం ప్రారంభం



**చురకలు విలేకరి, మల్లాపూర్, నవంబర్ 4 :** మల్లాపూర్ మండలంలోని మొగిలిపేట గ్రామానికి ఇటీవల మంజూరైన మీ సేవా కేంద్రాన్ని పంచాయతీ కార్యదర్శి గద్దం సౌజన్య సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం నిర్ణయించిన ధరకే సంబంధిత సర్టిఫికేట్లను ఇవ్వాలని నిర్వాహకుడు సాంబారి ప్రశాంత్ కు ఆమె సూచించింది. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వనతడుపుల నాగరాజు, రమేశ్, మహేశ్, వెంకటేశ్, పవన్ కుమార్, జగదీశ్వర్, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచుల ముందస్తు అరెస్ట్



**చురకలు విలేకరి, మల్లాపూర్, నవంబర్ 4 :** మల్లాపూర్ మండలంలోని మాజీ సర్పంచులను పోలీసులు సోమవారం ముందస్తు అరెస్ట్ చేశారు. గ్రామ పంచాయతీల్లో పెండింగ్ బిల్లులు చెల్లించాలని మాజీ సర్పంచులు. పోరుబాట కార్యక్రమాన్ని వెళ_న్నారనే సమాచారం మేరకు పోలీసులు మాజీ సర్పంచులను అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఇక్కడ మాజీ సర్పంచ్ లు మైదాసు శ్రీనివాస్, బొడ్డు రాజేష్, భూక్య గోవింద్ నాయక్, దండిక రాజన్న, దరాంసోత్ సురేందర్, కమలాకర్, హైదర్, తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్లో బిల్లులు... అప్పుల్లో సర్పంచులు



**చురకలు విలేకరి,ముస్తాబద్, నవంబర్ 4 :** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం లోని వివిధ గ్రామాలకు చెందిన తాజా మాజీ సర్పంచ్ లను పొద్దున 4గంటలకు అరెస్టు చేసిన సంఘటన ముస్తాబాద్ లో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే గత కొన్ని రోజులుగా తాజా మాజీ సర్పంచ్ లు తమ పదవి కాలంలో గ్రామంలో చేసిన అభివృద్ధి పనులకు గానూ తమకు ప్రభుత్వం చెల్లించాల్సిన పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని కోరుతూ ఆయా జిల్లా కేంద్రాలలో రిలే నిరాహార దీక్షలు చేస్తున్నారు. కాగా సోమవారం రోజున సర్పంచ్ ల ఆధ్వర్యంలో హైదరాబాదులో పోరుబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తూ సచివాలయాన్ని ముట్టడి చేయబోతున్నారు.ఈ విషయమై పోలీసులు తాజా మాజీ సర్పంచ్లను ముందస్తు అరెస్టులు చేసి ముస్తాబాద్ పోలీస్ స్టేషన్ లో ఉంచారు.ఈ సందర్భంగా గూడూరు గ్రామ మాజీ సర్పంచ్ చాకలి రమేష్ మాట్లాడుతూ తమకు ఇవ్వవలసిన పెండింగ్ బిల్లుల కొరకు మండల స్థాయిలోని ఎంపీడీవో కార్యాలయం నుండి రాష్ట్రస్థాయిలో మంత్రి కార్యాలయం వరకు వినతి పత్రాలు ఇస్తున్నప్పటికిని దీనిపై స్పందించకపోగా ఇటువంటి అక్రమ అరెస్టులు చేస్తూ మనోభావాలను దెబ్బతీస్తున్నారని అన్నారు. శాంతియుతంగా చట్టబద్ధంగా చేస్తున్న వారి దీక్షలో ఇటువంటి చర్యలు తీసుకోవడం బాధాకరమని అన్నారు. తమ పదవి కాలంలో చేసిన అభివృద్ధి పనులకు గాను ఇప్పటివరకు బిల్లులు రాకపోవడం సరైనది కాదని వాపోయారు. ఇప్పటికైనా సంబంధిత ప్రభుత్వ విభాగం స్పందించి పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని కోరారు.ఈ సందర్భంగా గూడెం గ్రామ మాజీ సర్పంచ్ చిట్టినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ తమ గ్రామంలో చేసిన అభివృద్ధి పనులు అయిన డంపింగ్ యార్డ్, పల్లె ప్రకృతి వనాలు, క్రీడా ప్రాంగణాలు, స్మశాన వాటికలు, సిసి రోడ్లు చేశామని అయినా ఇప్పటికే ఆ బిల్లును రాలేవని, గతంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేస్తామని చెప్పినా ప్రభుత్వము వచ్చి 11 నెలలు గడుస్తున్నా ఇంకా వీటిపై చర్య తీసుకోకపోవడం సరికాదని అన్నారు.పంచాయతీ శాఖ మంత్రి సీతక్క ను పలుమార్లు కలిసి వినతి పత్రాలు ఇచ్చిన స్పందించలేదని ఈ పెండింగ్ బిల్లులు విడుదల కాకపోవడం వలన తాజా మాజీ సర్పంచులు అందరూ తీవ్ర ఇబ్బందులు ఆర్థికంగా ఎదుర్కొంటున్నారని వెంటనే ప్రభుత్వం స్పందించి పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని కోరారు.

# మత్తు వీడాలి మంచి సమాజం నిర్మించాలి



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట నవంబర్ 04 :** ప్రతి ఒక్కరు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలనీ, ఆరోగ్యవంతమైన జీవితం కొనసాగించాలని మత్తును వీడాలనీ మంచి సమాజం నిర్మాణం కావాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జి. వనజ కుమారి అన్నారు.తేదీ 04-11-2024 రోజున ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సాయంత్రం ప్రహరీ క్లబ్ , జాతీయ సేవా పథకం, పోలీసు డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలోమాదకద్ర వ్యాల నిరోధంపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ మాట్లాడుతూ పొగ తాగడం వల్ల నోరు, గొంతు, ఊపిరి తిత్తుల క్యాన్సర్ వ్యాధితో పాటు 13 రకాల ఇతర క్యాన్సర్లు వస్తాయనీ మానుకోవాలనీ విద్యార్థులు చక్కగా చదువుకుని ఉన్నతంగా ఎదగాలని అన్నారు.లైన్స్ క్లబ్ మెంబర్ దుంపెన రమేష్ మాట్లాడుతూ మద్యం సేవిస్తే కాలేయం, క్లోమం దెబ్బ తింటాయనీ, సంబంధాలు దెబ్బ తింటాయి అనీ , డ్రగ్స్ తీసుకోవడం ద్వారా మానసిక ఆరోగ్యం దెబ్బతింటుందని మానుకోవాలనీ ఆరోగ్యం కాపాడుకోవాలని నశాముక్తి భారత్ కావాలనీ మెడిటేషన్ చేయాలి విలువలు నేర్చుకోవాలనీ ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దబడాలి అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జి. వనజ కుమారి, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, లైన్స్ క్లబ్ మెంబర్ దుంపెన రమేష్, ఉపన్యాసకులు క్యాతం సత్యనారాయణ, జాతీయ సేవా పథకం ప్రోగ్రామ్ అధికారి వాసరవేణి పర్శరాములు, మాదాసు చంద్రమౌళి, బుట్ట కవిత, నీరటి విష్ణు ప్రసాద్, ఆర్. గీత ,కొడి ముంజ సాగర్, చిలుక ప్రవళిక, బోధనేతర సిబ్బంది విమల్ కుమార్, షాహినా సుల్తానా విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వవిద్య వ్యవస్థల భూముల పరిరక్షణకు కృషి



**- పెద్దపల్లి పట్టణంలో అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి విస్తృత ప్రచారం**

**చురకలు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 4 :** రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేటు డిగ్రీ, పీజీ కళాశాల యజమాన్యాలకు పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్ మెంటు బకాయిలను విడుదలకు సహకరిస్తానని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ డాక్టర్ వి నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు.సోమవారం పెద్దపల్లి పట్టణంలో విస్తృతంగా పర్యటించారు.. పలువురు పట్టబద్రు లను కలిసి రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు మద్దతు తెలుపాలని కోరారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పలు ప్రభుత్వ జూనియర్ డిగ్రీ కళాశాలలలో మంచినీటి సదుపాయం, టాయిలెట్లు, ప్రహరి గోడలు అదనపు తరగతి గదు లు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని...డిగ్రీ కళా శాలలో మౌళిక వసతుల ఏర్పాటుకు.. కృషి చేస్తానని అన్నారు.చాలా చోట్ల ప్రభుత్వ భూములు అన్యాక్రాంతమవు తున్నాయని.. కృషి చేస్తానని అన్నారు.. ఇటీవల కాగజ్ నగర్ పర్యటనలో రెబ్బన జూనియర్ కళాశాలలో అదనపు తరగతి లేక చెట్ల కింద చదువుకుంటున్న విద్యార్థులను చూసి చలించిపోయానని తరగతి గది నిర్మాణానికి తన వంతుగా 2 లక్షల రూపాయలు అందజేశానని గుర్తు చేశారు.

## కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి



**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ నవంబర్ 04 :** వరి కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని తిమ్మాపూర్ బీజేపీ నాయకులు డిమాండ్ చేసారు.వరి కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ పిలుపు మేరకు సోమవారం తిమ్మాపూర్ తహసీల్దార్ విజయ్ కుమార్ కు బీజేపీ నాయకులు వినతి పత్రం ఇచ్చారు. వరి కోతలు మొదలయ్యి నెల రోజులవుతున్నా కూడా ఇంకా కేంద్రాల వారిగా రైస్ మిల్లులను అలాట్ చేయక పోవడం ప్రభుత్వ నిర్లక్ష్యం కనిపిస్తుందని వినతిపత్రం లో పేర్కొన్నారు.కేవలం ఫొటోలకు పోజులిచ్చే వరకు మాత్రమే కేంద్రాలను ప్రారంభం చేసినట్లు కాంగ్రెస్ నాయకులు ప్రచారం చేసుకున్నారని ఆరోపించారు.ఇప్పటికైనా కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించి,సరైన మౌలిక వసతులను ఏర్పాటు చేయాలని బీజేపీ అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి డిమాండ్ చేసారు.జిల్లా కార్యవర్గ సభ్యులు బూట్ల శ్రీనివాస్,కిసాన్ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి వేల్పుల రవీందర్ యాదవ్, మండల ఉపాధ్యక్షులు పబ్బ తిరుపతి, ప్రధాన కార్యదర్శి గొట్టిముక్కల తిరుపతి రెడ్డి,బీజేవైఎం అధ్యక్షులు గడ్డం అరుణ్, కిసాన్ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి కానుగంటి మధుకర్ రెడ్డి, ముంజం రమేష్ తదితరులు తహసీల్దార్ ను కలిసిన వారిలో ఉన్నారు.

## మర్రి శ్రీనివాస్ రెడ్డి గృహ ప్రవేశానికి ప్రభుత్వ విప్పు ఆది శ్రీనివాస్



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట నవంబర్ 04 :** ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మర్రి శ్రీనివాస్ రెడ్డినూతన గృహప్రవేశానికి ప్రభుత్వ విప్పు ఆది శ్రీనివాస్ హాజరయ్యి శ్రీ నివాస్ రెడ్డి దంపతులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో కె డిసిసి చెర్మేన్ కొండూరు రవీందర్రావు మాజీ తాజా జెడ్పిటిసి సభ్యులు చీటీ లక్ష్మణరావు సేస్ డైరెక్టర్ కృష్ణ హరి , తిమ్మాపూర్ సింగల్ విండో ఉపాధ్యక్షులు బుగ్గ కృష్ణమూర్తి శర్మ, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొమ్మటి నర్సయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, జిల్లా మైనార్టీ అధ్యక్షులు తషేక్ సాహెబ్, గోగూరి శ్రీనివాస్ రెడ్డి, చేపూరి రాజేశం గుప్తా, బండారి బాల్ రెడ్డి, పందిర్ల సుధాకర్ గౌడ్, మర్రి నారాయణరెడ్డి ,నిమ్మతుల అంజిరెడ్డి , గుడ్ల శ్రీనివాస్ , దండు శ్రీనివాస్ సత్తయ్య ,మేడిపల్లి దేవానందం, షేకు గౌస్ బాయి నంది కిషన్ ,మర్రి వెంకట్ రెడ్డి, సంజీవరెడ్డి , తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం తూకంలో తేడా వస్తే సహించేది లేదు



**-ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు**

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ నవంబర్ 4 :** పెద్దపల్లి నియోజకవర్గంలోని సుల్తానాబాద్ మండలం, నారాయణరావుపల్లి, గొల్లపల్లి, సాంబయ్యపల్లి గ్రామాలల్లో ఐకేపి, సింగిల్ విండో ద్వారా ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాలను స్థానిక నాయకులు, అధికారులతో కలిసి ప్రారంభించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, సుల్తానాబాద్ మార్కెట్ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, సింగిల్ విండో చైర్మన్ మరియు మండల అధ్యక్షులు చిలుక సతీష్, కల్లెపల్లి జానీ మరియు మాజీ సర్పంచ్ లు, మాజీ ఎంపీటీసీ లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనారిటీ అధ్యక్షులు ఎస్.కె సాహెబ్ ఇంటిలో తేనేటి విందు



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట నవంబర్ 04 :** ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల బొప్పాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా మైనారిటీ అధ్యక్షులు ఎస్.కె సాహెబ్ ఇంటిలో తేనేటి విందులో ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ పాల్గొన్నారు.తేనేటి విందులో ఆయన వెంట జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు కేతిరెడ్డి జగన్ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు షేక్ గౌస్ బాయి, కోమిరిశెట్టి తిరుపతి , ఓరుగంటి తిరుపతి, జిల్లా కార్యదర్శి గిరీధర్ రెడ్డి మండల అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొమ్మటి నర్సయ్య, పందిర్ల శ్రీనివాస్ గౌడ్, గంట అంజగౌడ్ సమద్ ,పెద్ది గారి శ్రీనివాస్ బొప్పాపూర్ మార్కెట్ కామిటి డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.